క్లుప్తంగా

నేడు వైఎస్సార్‌సీపీ శ్రేణుల సమావేశం

అరకులోయ రూరల్: మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీ రణజిల్లెడ సమీపంలోని ఓ ప్రైవేట్ రిసార్ట్స్‌లో బుధవారం వైఎస్సార్‌సీపీ శ్రేణుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం10.30కు జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు విధిగా హాజరుకావాలని కోరారు.

మోదకొండమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ తదితరులు

హుకుంపేట: మండల కేంద్రంలోని మే 26, 27,28 తేదీల్లో జరగనున్న మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల వాల్ పోస్టర్లను మంగళవారం సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ ఉత్సవ కమిటీతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమిటీ సభ్యులు సమష్టిగా పనిచేస్తూ జాతర మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పాంగి అనిల్, ఉపాధ్యక్షుడు నాగబాబు, మాజీ జెడ్పీటీసీ కాసులమ్మ, గోవింద్, వెంకట్, సూరిబాబు, దుర్గప్రసాద్,శివ, నానాజీ తదితరులు పాల్గొన్నారు.

సికిల్‌సెల్ ఎనీమియాపై కళాజాత



కళా ప్రదర్శన నిర్వహిస్తున్న కళాకారులు

గంగవరం: సికిల్‌సెల్ ఎనీమీయా వ్యాధి నిర్మూలనపై గిరిజన ప్రజలకు అవగాహన కల్పించేందుకు గిరిజన గ్రామాల్లో నిర్వహిస్తున్న బుర్రకథ, వీధి నాటక ప్రదర్శనలు గిరిజనులను చైతన్యవంతం చేస్తున్నాయి. మండల కేంద్రంలో మంగళవారం రాజమండ్రికి చెందిన విభూతి బ్రదర్స్ కళాకారుల బృందం కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనకు ఆదరణ లభించినట్టు కళాకారులు శ్రీనివాసరాజు, చిరంజీవి చెప్పారు. స్థానిక పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



చిన్నారుల నృత్య ప్రదర్శన

గంగవరం: మండలంలోని వెంకటరామపురం (గౌరగుమ్మి)లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని హెచ్ఎం కె.వెంకటేశ్వర్లు దొర ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ ప్రతినిధులు కృష్ణ, రఘుబాబు దొర, రుక్మిణి దేవి మాట్లాడుతూ చదువుతోనే ప్రగతి సాధ్యమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు దుర్గదేవి, బొజ్జి దొర, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నవోదయకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక



ఠాగూర్



సునంద శ్రీగోపిక

పాడేరు/రాజవొమ్మంగి : ప్రతిష్టాత్మక నవోదయ పాఠశాలలో ప్రవేశానికి గిరిజన విద్యార్థులు ఎంపికయ్యారు. ఇందులో భాగంగా పెదబయలు మండలం గోమంగి పంచాయతీ కుమ్మరివీధి గ్రామానికి చెందిన గంపరాయి ఠాగూర్ , రాజవొమ్మంగి మండలంలోని చెరకుంపాలెం ఎంపీపీ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న కొండపల్లి గ్రామానికి చెందిన బీరబోయిన సునంద శ్రీగోపిక ఎంపికైనట్టు అధికారులు తెలిపారు. వారిని పాఠశాలల యాజమాన్యాలు అభినందించారు.

మమ్మల్ని ఇబ్బందులు పెట్టేందుకే



వృద్ధులమైన మాకు ఇంటి వద్దకే పింఛను వస్తుండడంతో వాటిని వినియోగించుకుంటూ జీవనం సాగిస్తున్నాం. ఎన్నికల పేరుతో మమ్మల్ని ఇబ్బందులు పెట్టేందుకే వలంటీర్ల సేవలు నిలిపివేసేలా కుట్ర చేశారు. వలంటీర్లు మా జీవితంలో ఒక భాగంగా మారిపోయారు. నిస్వార్థంగా సేవలందిస్తున్న వలంటీర్లు మా కష్టాల్లో ఆదుకున్నారు. చంద్రబాబు కక్షపూరితంగా వలంటీర్ల సేవలు నిలపడం దారుణం. కన్నబిడ్డల కంటే అధికంగా సేవలు చేస్తున్న వలంటీర్ల సేవలు మాకు కావాలి.
– శ్యామల ముత్తమ్మ, మామిళ్లగూడెం,చింతూరు మండలం

ఇబ్బంది పెట్టడం సరికాదు



మాది తీములబంద గ్రామం మండల కేంద్రానికి నాలుగుకిలోమీటర్ల దూరంలో ఉంది. సచివాలయానికి వెళ్లాలన్నా నడిచి వెళ్లాల్సిందే. వృద్ధాప్యం కారణంగా పింఛన్ కోసం అంతదూరం నడిచి వెళ్లలేను. ఇది వరకు వలంటీర్లు ఇంటికి వచ్చి ప్రతినెలా మొదటి తారీఖున ఇచ్చేవారు. ఇప్పుడేమే ఈనెల సచివాలయాలకు వెళ్లాలని చెపుతున్నారు. మాలాంటి వారు ఇబ్బందులు పడకూదని వలంటీర్లను నియమించి ముఖ్యమంత్రి జగన్ మంచి పనిచేస్తే ఇప్పుడు వారిని తొలగించాలని కొన్ని పార్టీలు కంకణం కట్టుకున్నాయి. ఏది ఏమైనా వలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేస్తే మాకు ఈ ఇబ్బందులు ఉండవు.
– కొర్రా లక్ష్మణరావు, తీములబంద గ్రామం,జీకే వీధి మండలం

సాయం లేనిదే నడవలేను ఎలా వెళ్లాలి?



మాది ముంచంగిపుట్టు మండలం కిరాంబో గ్రామం.నాకు ప్రతి నెల వృద్ధాపు పింఛనే ఆధారం.నాకు గత రెండు ఏళ్లగా కంటి చూపు సైతం మందగించింది. నాకు ఒక తోడు లేకపోతే ఇంటి నుంచి బయటకు రావడమే కష్టం. నడవలేని స్థితిలో నేను మా ఊరు నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో వనగుమ్మ పంచాయతీ కేంద్రానికి ఎలా వెళ్లి పింఛన్ తీసుకోవాలి. గత ఐదేళ్లగా పింఛన్ డబ్బులు ప్రతి నెల ఒకటోవ తేదినే నా ఇంటి గుమ్మం వద్దకే వచ్చేవి. మా లాంటి వృద్ధులకు ఇబ్బంది పెట్టడం తగదు.
– పాంగి సోమరి, కిరాంబో, ముంచంగిపుట్టు మండలం

పండుటాకులపై ఎందుకీ పగ..

- పింఛన్ల నిలిపివేతతో లబ్ధిదారుల ఆందోళన
- చంద్రబాబు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పింఛన్‌దారులు
- ఊసూరుమంటున్న అవ్వాతాతలు



చింతూరు/పాడేరు/అనంతగిరి/రంపచోడవరం: ప్రతినెలా ఒకటో తారీఖున ఠంచనుగా ఇంటికి వచ్చే పింఛన్ ఇంకా ఎందుకు రాలేదో అంటూ పింఛనుదారులు ఎదురుచూపులు చూస్తున్నారు. మా వలంటీరు వస్తారు.. పింఛను తెచ్చి చేతిలో పెడతారంటూ కళ్లు కాయలు కాసేలా చూస్తున్న వారికి.. ఈ నెల వలంటీర్లు ఇళ్లకు రారనే చేదువార్త తెలిసి ఆందోళన చెందారు. ఈనె ల పింఛన్లు సచివాలయాల వద్ద ఇస్తారని తెలుసుకున్న వారు అక్కడకు చేరుకుని సచివాలయ సిబ్బంది కోసం ఎదురుచూపులు చూస్తూ కూర్చున్నారు. చింతూరు మండలం మామిళ్లగూడెం సచివాలయం వద్ద మంగళవారం పింఛన్ల కోసం లబ్ధిదారులు ఎదురుచూశారు. వీరిలో వృద్ధులు, దివ్యాంగులు, అంధులు, వితంతవులు ఉన్నారు. వైస్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి నెలా మా వలంటీర్లు ఇంటికి తీసుకొచ్చి పింఛనుతో పాటు ఇతర పథకాలు అందిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ప్రభావితం చేస్తారంటూ వలంటీర్ల సేవలు నిలిపివేయడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేవారు. వలంటీర్లు ఫలానా పార్టీకి ఓట్లేయండంటూ ఎన్నడూ మాకు చెప్పలేదన్నారు. కుట్రపూరిత రాజకీయ కక్షలతో మాలాంటి పేదోళ్ల జీవితాలతో ఆడులాడడం దారుణమని వాపోయారు. తీవ్రమైన ఎండల సమయంలో ఎన్నికలను అడ్డుపెట్టుకుని మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రతిపక్షాలకు మా ఉసురు తగులుతుందని, ఇప్పటికైనా వలంటీర్లు విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

పాడేరు, అరకు, రంపచోడవరం, నియోజకవర్గాల్లో పింఛన్‌దారుల వివరాలు		
మండలం	పింఛన్‌దారులు	నెలకు అందుతున్న సొమ్ము
పాడేరు	6,800	రూ.2,08,03,500
జి.మాడుగుల	6,752	రూ.2,05,01,000
చింతపల్లి	9,728	రూ.2,98,52,500
జీకే వీధి	7,931	రూ.2,42,57,500
కొయ్యూరు	7,883	రూ. 2,40,60,000
అరకు నియోజకవర్గం		
అరకులోయ	6,683	రూ.2,06,90,000
హుకుంపేట	7,395	రూ.2,26,30,000
డుంబ్రిగుడ	6,646	రూ.2,02,63,500
ముంచంగిపుట్టు	6,463	రూ.2,0,08,000
అనంతగిరి	6,251	రూ.1,87,54,000
పెదబయలు	6,320	రూ.1,96,03,500
రంపచోడవరం నియోజకవర్గం		
రాజవొమ్మంగి	6681	రూ.1,95,29,000
అడ్డతీగల	11057	రూ.1,26,00,000
గంగవరం	4032	రూ. 1,08,00,000
రంపచోడవరం	4678	రూ.1,23,00,000
మారేడుమిల్లి	1875	రూ.45,00,000
వై.రామవరం	3429	రూ.80.,00,000
ఎటపాక	5689	రూ.1,26,00,000
దేవీపట్నం	4400	రూ.1,00,00,000
వి.ఆర్.పురం	3695	రూ.1,13,00,000
కూనవరం	3901	రూ.1,21,33,000
చింతూరు	5209	రూ.1,64,00,000

నడవలేని స్థితిలో ఉన్నాను



నడవలేని స్థితిలో ఉన్న నాకు ప్రతినెలా ఒకటో తారీఖున వలంటీరు ఇంటికి వచ్చి రూ.3 వేలు పింఛను అందిస్తున్నారు. ఈనెల పింఛను కోసం సచివాలయానికి వెళ్లాలని చెబుతున్నారు. నడవలేని స్థితిలో ఉన్న నేను అంతదూరం ఎలా వెళ్లాలి.
– మిడియం పొపమ్మ, మామిళ్లగూడెం

వలంటీర్లను అడ్డుకోవడం సరికాదు



కరోనా, వరదలు ఇతర సమయాల్లో ఎన్నో సేవలందిస్తున్న వలంటీర్లను రాజకీయ కక్షతో అడ్డుకోవడం సరికాదు. నాకు ప్రతినెలా మా వలంటీరు వితంతు పింఛను ఇంటికి తీసుకొచ్చి అందిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో పింఛను కోసం ఎన్నో బాధలు పడ్డాం. వైఎస్ జగన్ ప్రభుత్వంలో ఇంటికే పింఛను వస్తుండడంతో ఆనందంగా ఉన్నాం.
– ముచ్చిక ముత్తమ్మ, మామిళ్లగూడెం

వృద్ధులపై చంద్రబాబు పగ



నా వయస్సు 75 సంవత్సరాలు. నాకు బీపీ, షుగరు, ఆస్మాతో రోజూ ఇబ్బందులు పడుతున్నాను. ఒంటరి జీవితాన్ని గడుపుతున్నాను. నా కొడుకు జగన్‌మోహన్‌రెడ్డి ఒకటో తేదీన వలంటీర్ ద్వారా పింఛన్ అందిస్తున్నారు.రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు వలంటీర్లను విధుల నుంచి తొలగించేలా చేయడం దారుణం. ఇప్పుడు మా లాంటి వారి పరిస్థితి ఏమిటి
– పిల్లి శాంతమ్మ, సీలేరు

మా అవస్థలు చూస్తే చంద్రబాబుకు సంతోషం



టీడీపీ పాలనలో పింఛన్ల కోసం వారం రోజుల పాటు తిరగాల్సి వచ్చేది. అయినా అందేది కాదు. వైఎస్ జగన్ వచ్చాక మాకు వలంటీర్లు ప్రతి నెల ఒకటో తేదీన ఇంటికొచ్చి పింఛన్ ఇచ్చేవాడు. సంతోషంగా ఉన్నాం. ఇప్పుడు చంద్రబాబు మళ్లీ పాత కష్టాలు గుర్తు చేశారు. మేం సంతోషంగా ఉండడం ఆయనకు ఇష్టం లేదేమో..మేం అవస్థలు పడుతుంటే చంద్రబాబుకు సంతోషంగా ఉంటుదేమో.
గొల్లోరి సువర్ణ, బరడ గ్రామం, ముంచంగిపుట్టు మండలం

వలంటీర్ల సేవలపై చంద్రబాబు కక్ష



ప్రతీ నెల మొదటి రోజునే ఇంటి వద్దకే వలంటీర్ వచ్చి పెన్షన్ సొమ్ము ఇచ్చివాడు. మాకు వలంటీర్ వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుంది.ఎన్నికల పుణ్యమంటూ చంద్రబాబు వలంటీర్లపై చిమ్మిన విషం మాకు కష్టాలు తెచ్చిపెట్టింది. సచివాలయం వద్ద గంటల తరబడి నిలబడి మండుటెండలోనే బాధలు పడాల్సి వస్తుంది. ఎండదాటికి ఎలా వెళ్లాలనని భయం పట్టుకుంది.
– ఎం గౌరమ్మ, వితంతువు, జి.మాడుగుల

ఎండకి భయమేస్తోంది



వలింటీర్ ఇంటికీ ప్రతీనెల తీసుకొచ్చి పెన్షన్ సొమ్మును అందించేవారు. ఇప్పుడు పెన్షన్ తీసుకోవటానికి సచివాలయానికి వెళ్ళడమంటే భయమేస్తుంది. పెన్షన్‌దార్లు క్యూలో మండుటెండలో నిలబడాల్సివస్తుంది. ఎండకు వడదెబ్బ, ఆరోగ్యపరమైన ఇబ్బంది తలెత్తుతాయని భయపడుతున్నాను.ఓ దేవుడా ఎంత కష్టమొచ్చింది.
– శెట్టి లక్ష్మి, దయాలిసిస్ పేషెంట్, జోగులపుట్టు గ్రామం

చంద్రబాబు నీచ రాజకీయాలతో పండుటాకులకు అవస్థలు



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు

ముంచంగిపుట్టు: చంద్రబాబు కుట్ర రాజకీయాలతో పండుటాకులు తీవ్ర అవస్థలు పడుతున్నారని, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులతో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటోవ తేదీ పింఛన్ అందకుండా పేదలను ఆకలితో ఉంచిన ఉసురు చంద్రబాబుకు తప్పకుండా తగులుతుందన్నారు. పింఛన్ పంపిణీ నుంచి వలంటీర్లను తప్పించాలంటూ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం, పింఛన్ పంపిణీ అడ్డుకోవడంపై నేతలంతా ఖండించారు. చంద్రబాబు నీచ రాజకీయాలు చేస్తూ తప్పుడు ఫిర్యాదులతో నిస్వార్థంగా సేవలందించే వలంటీర్లను దూరం చేశాడన్నారు. అవినీతి, దళారీ, దోపిడీ అలవాటు ఉన్న చంద్రబాబుకు ప్రజలను ఎవరు మంచి చేసినా నచ్చదన్నారు. పింఛన్‌దారులు సచివాలయానికి వెళ్లి పింఛన్ తీసుకోవడం ఎంతో శ్రమతో కూడిన పని అన్నారు. ప్రజలంతా చంద్రబాబు కుట్రలు గమనిస్తున్నారని, త్వరలోనే తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయన్నారు. జోలాపుట్టు సర్పంచ్ నీలకంఠం, నేతలు అర్జున్, అప్పారావు, సుందరరావు, శివ, రాంప్రసాద్, జగబంధు, సాధురాం, ప్రసాద్, పులిరాజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యం



గన్నెలలో గ్రామస్తులతో నాయకులు

అరకులోయ రూరల్: మండలంలోని గన్నెల పంచాయతీ పూజరిబంధ, కాగువలస, కందులగుడ్డి, తడక, పొల్లంగుడ గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి తనుజరాణి, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను గెలిపించాలని కోరారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా కష్టపడుతున్నామన్నారు. ఎంపీటీసీ సభ్యులు శత్రుగున్, రాంచందర్, నాయకులు విజయ్‌కుమార్, హరినాథ్, రామ్మూర్తి, జీనబంధు, అర్జున్ ,గుండు,రాము,నర్సింగ్,రఘు,మోహన్, సానియా,తదితరులు పాల్గొన్నారు.



అడుగులపుట్టులో గ్రామస్తులతో మండల పార్టీ అధ్యక్షుడు ఆనందరావు

పెదబయలు: మండలంలోని అడుగులపుట్టు పంచాయతీ తమరడ, కొత్తాపుట్టు గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు వంతాల ఆనందరావు స్థానిక నేతలతో కలిసి మంగళవారం పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా తనూజరాణి, ఎమ్మెల్యేగా రేగం మత్స్యలింగంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. టీడీపీ, పొత్తుపార్టీల మాటలు నమ్మవద్దన్నారు. నాయకులు సింహాచలం,రాష్ట్ర ఆగ్రో డైరెక్టర్ వనల్ప సన్యాసి, ధనలక్ష్మీ, సర్పంచ్ గుల్లేలు కృష్ణారావు, నాయకులు అనంతరావు,లక్ష్మణరావు,రాధాకృష్ణ, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



పెదార్యూరులో గ్రామస్తులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న నాయకులు

కూనవరం: మండలంలోని పెదార్కూరులో, బండారుగూడెం, రేపాక గ్రామాల్లో పార్టీ నాయకులు మేము సిద్ధం, మాబూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. ఎంపీపీ పాయం రంగమ్మ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు, మేరుకులం, ఆరెకటిక రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు దీకొండ గంగాధర్‌రావు, అరవా వెంకటరామారావు, మాజీ వైస్ ఎంపీపీ గుజ్జాబాబు, పాపారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



అచ్చియ్యపేటలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ నాగమణి



కళాజాతాలో ప్రదర్శిస్తున్న కళాకారులు

అడ్డతీగల: మండలంలోని 143 పోలింగ్ బూత్ పరిధిలోని అచ్చియ్యపేటలో మంగళవారం తహసీల్దార్ పి.నాగమణి స్థానికులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కుని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. మన భవిష్యత్‌ని నిర్దేశించే నాయకులను ఎన్నుకునే హక్కు, స్వాతంత్రం మనకి ఉన్నాయన్నారు. ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. రెవెన్యూ సిబ్బంది, బొడ్లంక సర్పంచ్ బోనెం రాఘవ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్:నూతన ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి ఏప్రిల్ 15 తేదీ చివరి గడవు అని స్థానిక తహసీల్దార్ టి.రామకృష్ణ తెలిపారు. ఏప్రిల్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు అర్హులని, ఫారం–6 ద్వారా నమోదు చేసుకోవచ్చాన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఫారం–7,8 ద్వారా మార్పులు, చేర్పులు జరగవన్నారు.

రాజవొమ్మంగి: ఓటు హక్కుపై తహసీల్దార్ డి.వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఓటు హక్కుపై కళాజాత కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. వాతంగి, ఉర్లాకులపాడు, చెరకుంపాలెం గ్రామాల్లో ఎంఈవో సూరయ్యరెడ్డి తదితరులు ఈవీఎంల వినియోగంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సీఐ సన్యాసినాయుడు, ఎంపీడీఓ యాదగిరీశ్వరరావు, బీఎల్వోలు సూర్యకాంతం, భూలక్ష్మి, ఎస్ఐ వెంకయ్య, హెచ్‌సీ వెంకటసుబ్బారావు, వీఆర్వో ఎస్. నాగేశ్వరరావు, మహిళా పోలీస్ గిరిజ తదితరులు పాల్గొన్నారు.

28 మందికి కంటి వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ జగన్

చింతపల్లిరూరల్: స్థానిక ఏరియా ఆస్పత్రిలో పాడేరు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. శిబిరంలో కంటి సమస్యల ఉన్న వారికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. ఇందులో భాగంగా 21 మందికి కంటి శస్త్ర చికిత్సలు అవసరమున్నట్టు దృష్టి ఐ కేర్ మేనెజింగ్ డైరెక్టర్, కన్సల్టెంట్ ఒప్టోమెట్రిస్ట్ గాలి జగన్ తెలిపారు. శస్త్రచికిత్సల కోసం విశాఖపట్నంలో దృష్టి ఐ కేర్ అనుబంధ ఆస్పత్రిలో ఐటీడీఏ సహకారంతో పూర్తిగా ఉచిత రవాణ, భోజన, వసతి సదుపాయాలతో వారిని తరలించినట్టు ఆయన చెప్పారు.

రోడ్డు పనుల పరిశీలన



రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఈఈ వేణుగోపాలరావు

అనంతగిరి: మండలంలోని గుమ్మ పంచాయతీ నిమ్మలఊట నుంచి కడరేవ్ వరకు మిషన్ కనెక్ట్ పాడేరులో భాగంగా రూ.1.2కోట్లతో నిర్మాణంలో ఉన్న గ్రావెల్ రోడ్డు పనులను ఈఈ వేణుగోపాలరావు మంగళవారం పరిశీలించారు. రోడ్డు పనుల్లో అవకతవకలు జరిగినట్టు కొంతమంది ఫిర్యాదు మేరకు.. ఈఈ వేణుగోపాలరావు స్వయంగా కడరేవు గ్రామానికి వెళ్లి స్థానికులను కలిసి మాట్లాడారు.. రోడ్డు పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అనే దానిపై గ్రామస్తులను అడుగగా, పనులు సక్రమంగా జరుగుతున్నాయని, పనుల్లో అవకవతకలు ఏమీ జరగలేదని స్థానికులు ఆయనకు తెలిపారు. ఈ సందర్భంగా ఈఈ వేణుగోపాలరావు మాట్లాడుతూ రోడ్డు పనుల్లో నిధులు దుర్వినియోగం అనేది అవాస్తమన్నారు.. అందిన బిల్లులకు తగట్టుగా పనులు జరిగినట్లుగా గుర్తించామన్నారు. అలాగే నాణ్యత ప్రమాణాలతో రోడ్డు చేపట్టే విధంగా అన్ని చర్యలు చేపట్టామన్నారు. రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా కృషిచే స్తామన్నారు. ఏఈ గణేష్, జేఈ అప్పలనాయుడు, వర్క్ ఇన్‌స్పెక్టర్ శివ, పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

మాడుగుల: స్థానిక డిగ్రీ కళాశాలలో ఈ నెల 15వ తేదీ నుంచి ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ సి.వి.ఎస్.ఎస్ శాస్త్రి మంగళవారం తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు కోర్సులో చేరడానికి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కంప్యూటర్ శిక్షణతోపాటు, రిలయన్స్, సంతూర్ వంటి ప్రముఖ కంపెనీల స్కాలర్ షిప్ కోసం ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. ఇప్పటికే కళాశాల విద్యార్థులు ఇద్దరు స్కాలర్ షిప్‌కు ఎంపికయ్యారన్నారు.

హెచ్ఐవీపై అవగాహన అవసరం

పాయకరావుపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో మంగవరం పీహెచ్‌సీలో ఆశా డే మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ జీసీహెచ్ నరసింగరావు మాట్లాడుతూ హెచ్ఐవీ ఏవిధంగా వ్యాపిస్తుంది, ఏవిధంగా వ్యాపించదు, ఒక వేళ హెచ్ఐవీ వస్తే, ఎటువంటి జాగ్రత్తలు తీసు కోవాలి అనే అంశాలను వివరించడంతో పాటు హెచ్ఐవీ రోగుల పట్ల సంఘంలో ఎటువంటి వివక్ష చూపకుండా ఉండాలని, హెచ్ఐవీ రోగు లకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలు గురించి తెలియజేశారు. మెడికల్ ఆఫీసర్ స్వరాజ్యం, ఎం.ఎల్.హెచ్.ఎస్ శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు,సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పరదేశమ్మ తల్లి పండగ

మునగపాక : మండల కేంద్రంలో మంగళవారం పరదేశమ్మ తల్లి పండగ ఘనంగా జరిగింది. ఉదయం నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. కాగా పండగను సర్పంచ్ దిమ్మల అప్పారావు తెల్లవారు ప్రారంభించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ చైర్మన్ వేగి కృష్ణ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. భక్తులకు ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు గాను మజ్జిగ పంపిణీ చేపట్టారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్,ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ, అచ్చియ్యనాయుడు, రాము, గణేష్ అమ్మవారిని దర్శించుకున్నారు.

సీతారామ కల్యాణ పోస్టర్ ఆవిష్కరణ

అనకాపల్లి: స్థానిక సీతారామాలయంలో సీతారామ కల్యాణ మహోత్సవ గోడపత్రికను ఉత్సవ కమిటీ సభ్యులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ నెల 15న సీతారామస్వామి పెళ్లిరాట మహోత్సవం, 17న కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షులు కొణతాల జగన్నాథరావు నాయుడు, కొణతాల నారాయణరావు, కార్యదర్శి సిరసపల్లి సూరిబాబు, కోశాధికారి దాసిరెడ్డి వెంకటేశ్వరరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కామధేనువు ప్రసాద్, కార్యదర్శి రాజు, కోశాధికారి నీలేష్ గుప్తా, కన్వీనర్ పచ్చర్ల వెంకట అప్పారావు పాల్గొన్నారు.